నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 02, జులై 2024 పేజీలు: 04

## నేడు నల్లమల్లలో మంత్రి సీతక్క పర్యటన



మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్:
నేడు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నల్లమల్లలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మిగతా 2లో..

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి

# పర్యావరణాన్ని పెంచాలి

### అటవీ విస్తరణ పెరుగుదలతోనే పర్యావరణ పరిరక్షణ

### పాలకుర్తి ఎమ్మెల్యే పాలకుర్తి యశస్వినిరెడ్డి





తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జులై 01:

ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పత్తేపురం, పోలేపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ విడివిడిగా మొక్కలు నాటి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉష్ణోగ్రత తగ్గాలంటే ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలన్నారు. దేశవ్యాప్తంగా రోజురోజుకు వాహనాలు పెరగడంతో భారీగా పొల్యూషన్ పెరిగిందని,ప్రతి ఒక్కరు మిగతా 2లో..

### మూడు నెలలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

# ఫారెస్ట్‌లోకి నో ఎంట్రీ

### సఫారీ టూరిజం సేవలూ బంద్..

### జంతువుల సంతానోత్పత్తి కోసమే..: డీఎఫ్ఓ








ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జులై 1:

జులై ఒకటో తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు జంతువుల సంతానోత్పత్తి కోసం సఫారీ టూరిజం ను పూర్తిగా మూడు నెలల పాటు బందు చేయడం జరుగుతుందని డీఎఫ్ఓ రోహిత్ గోపిడి అన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఈ మూడు నెలల పాటు ఎవరికీ అనుమతులు ఉండవని తెలిపారు. వన్యప్రాణులలో ముఖ్యంగా పెద్దపులి మేటును కలిసేందుకు ప్రయత్నం చేస్తాయన్నారు. ఈ మూడు నెలల వ్యవధిలో జంతువులు సంతాన ఉత్పత్తి కోసం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్తాయని తెలిపారు. ఈ అంతా నోత్పత్తి సమయంలో మానవ అలజడి లేకుండా ఉంటే ఇబ్బంది ఉండదు. తిరిగి అక్టోబర్ ఒకటో తేదీన టూరిజం సఫారీ పునః ప్రారంభం అవుతుందన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# నేడు నల్లమల్లలో మంత్రి సీతక్క పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)

సీతక్క పర్యటించనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ముందుగా తెలుగుపల్లి గ్రామంలో నిర్మించిన కేజీబీవీ పాఠశాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభిం చనున్నారు. మంత్రితో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు మున్సిపల్ ఈ పర్యటనలో ఉంటారు. తధానంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా వైద్యుడికి సన్మానం

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ జులై 1:**

నేడు జాతీయ డాక్టర్ దినోత్సవం సందర్భంగా జిఎన్ఆర్ ఆదిత్య యజమాన్యం మరియు విద్యార్థుల సమక్షంలో అదే పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థి యొక్క తండ్రి డాక్టర్ కావడంతో వారిని గుర్తించి జిఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత వై హలరాజు ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ




కార్యక్రమంలో రమేష్,సన మెహర, గౌస్ పాషా,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచాలి







(మొదటిపేజీ తరువాయి..)

ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాలని కోరారు. నియోజకవర్గంలో పచ్చదనం పెంపుకు కృషిచేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్,ఎంపీడీవో షేక్ సలార్ భాష, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ యుగంధర్,వివిధ శాఖల అధికారులు గౌస్,వెంకటేశ్వర రెడ్డి, బుచ్చయ్య,మధు, సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, ధరావత్ సోమన్న, ప్రభాకర్ రెడ్డి, తండ సోమలింగం, వెంకన్న, సమ్మయ్య గౌడ్,పెద్ది ప్రవీణ్ గౌడ్, మల్లారెడ్డి, నాగిరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క నల్లమలకి రావడం శుభ పరిణామం

- **ఆదివాసి బిడ్డ కాట్రాజు ఈశ్వరమ్మ కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలి**
- **ప్రజా, ఆదివాసీ సంఘాల విజ్ఞప్తి!**

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ జులై 1:**

నేడు నల్లమల్లలో పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పర్యటించనున్న సందర్భంగా కుల సంఘాలు, గిరిజన సంఘాల నేతలు శుభపరిణంగా భావిస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం లో మంత్రి సీతక్క రెండోసారి పర్యటన చేయడం ఈ ప్రాంత వాసులు సీతక్కపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, ఆదివాసి గిరిజన సంఘాల నేతలు పత్రిక ప్రకటనలో సోమవారం ఈ విధంగా తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో గత ఇరవై రోజుల క్రితం ఆదివాసి మహిళ అయిన కాట్రాజు ఈశ్వరమ్మపై క్రూరాతి క్రూరంగా హింసించడమే కాకుండా అత్యాచారం చేసి హత్య చేయాలన్నారు. ఈ దుర్ఘటన చూసిన అదే గ్రామానికి చెందిన బండి వెంకటిష్, బండి శివమ్మ, బండి శివుడు, అమరగిరి సాంబశివుడు, అమరగిరి నాగమ్మ, చటమోని సంధ్యమ్మలను వెంటనే సిఎస్, ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం క్రింద దుండగులను వెంటనే అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు. పత్రికా ముఖంగా మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేస్తున్నామని కులనిర్మూలనా పోరాట సమితి, పౌరహక్కుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక వేదిక, ఆదివాసీ హక్కుల



పోరాట కమిటీలు ముక్తకంఠంతో తెలిపారు.

బండి వెంకటేష్. బండి శివమ్మలను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండుకు పంపారని, ఇంకా నలుగురిని కూడా అరెస్టు చేయించి జైలుకు పంపాలన్నారు. బండి శివుడు కండ్లకు కావర మెక్కి మొలచింతలపల్లిలో మీసం మెలిమేస్తూ.. నాకు ఆడ్డెవరూ లేరు.. "నాకు ఎదురు తిరుగుతే చంపేస్తానని... బెదిరిస్తున్నాడని ఆ గ్రామ ఆదివాసుల ద్వారా తెలుస్తుందని ఈ లేఖలో పేర్కొన్నారు. అదే విధంగా మొలచింతలపల్లి ఆదివాసుల సమస్యలతో పాటు మరి కొన్ని చెంచు పెంటలలో చాలా ఏండ్ల తరబడి పేరుకు పోయిన మరి కొన్ని సమస్యలు పరిష్కారం కొరకు మీ ముందుంచుతున్నామని వేడుకుంటున్నారు. మొలచింతల పల్లి గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనటానికి వెంటనే పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. కాట్రాజు ఈశ్వరమ్మకు ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం వెంటనే ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగం కల్పించలని కోరారు. అదేవిధంగా రూ.5 లక్షల ఎక్స్ గ్రేసియాతో పాటు, పక్కా ఇల్లు నిర్మించాలన్నారు. 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలి కోరారు. బాధితురాలి ముగ్గురి ఆడ పిల్లలను తెలంగాణ గురుకులలో చేర్పించాలన్నారు. కాట్రాజు ఈశ్వర మ్మ వ్యవసాయ భూమితో పాటు, ఆ గ్రామ చెంచు రైతుల వ్యవసాయ భూములు అగ్ర కులాల కబంధ హస్తాలలో బంధీగా ఉన్నాయన్నారు. ఆ భూములను మొత్తం విడిపించి చెంచు రైతులకిప్పిస్తూ, అన్ని హక్కు లు కల్పించాలి కోరారు. మొలచింతలపల్లి గ్రామంతో పాటు నాగర్ కర్నూలు జిల్లా లో చాలా మంది ఆదివాసీ చెంచులకు ఆధార్ కార్డ్స్, అంత్యోదయ రేషన్ కార్డులు లేవు కనుక మంత్రిగారైన మీరు చెంచు కుటుంబాలపై ప్రత్యేక చొరవ తీసుకుని 'ఇప్పించాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లా లో గతంలో ఐటీడీఏ ద్వారా పంపిణి చేసిన వ్యవసాయ భూములు అన్యా క్రాంతమై గిరిజ నేతరుల చేతులలో బంధీ అయినాయన్నారు. తిరిగి ఆ భూములను చెంచుల కిప్పించాలన్నారు. నల్లమల లోత ట్టు చెంచు పెంటల లో... రాయిలేటి పెంట, మల్లాపూర్, అప్పాపూర్, పుల్లాయి పల్లి, మేడి మల్కల, ఈర్లపెంట, గీసుగండి, పల్లెరూటుపెంట, పెట్రాల్ చేను, చిట్లం కుంట చెంచు కాలనీ, బాపన్ పహాడ్, కొల్లం పెంట, కొమ్మన పెంట, ఫరహాబాద్, కుడిచింతల బైలు, బౌరా పూర్. రాంపూర్, సంగిడి గుండాల, ఆగర్లపెంటలలో ప్రధానంగా త్రాగు నీరు. రోడ్డు సౌకర్యం, వైద్య సదు పాయం లాంటి కనీస మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొటున్నారన్నారు. కావునా తమరు వెంటనే నెరవేర్చాలని కోరారు. ప్రధానంగా మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టున్న సీనియర్ అసిస్టెంట్ జాఫర్ హుస్సేన్ ను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని, అర్హత కలిగిన ఐటి డిఏ అదికారితో పాటు, కార్యాలయంలో పూర్తి సిబ్బం దిని నియమిస్తూ, ఎల్ల వేళలా చెంచులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఆమనగల్లు పట్ట ణంలో ఉన్న కుటుంబాలకు 40 ఎకరాలకు పైబడి అప్ప ట్లో ఇవ్వడం జరిగింది. అట్టి వ్యవసాయ పొలంలో ఒక వ్యక్తి సాగు చేసుకుంటూ తమ కుటుంబంలో పట్టాలు చేసుకుంటూ చెంచులను మోసం చేస్తున్న తీరుపై ఐటిడిఏ ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి చెంచు పెంటలలో చెంచులు సాగు చేసుకుంటున్న పోడు వ్యవసాయ భూమిని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలిప్పిం చాలన్నారు. అంతరించిపోతున్న చెంచులకు సర్వహక్కు లు కల్పించాలి కోరారు. ప్రతి ఆదివాసి గ్రామంలో నివ సిస్తున్న ప్రతి చెంచు కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి. పీజీ,డిగ్రీ,ఇంటర్,పదవి తరగతి చదివిన ప్రతి చెంచు యువకులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి కోరారు. ఆదివాసీ గ్రామాలపై అటవీశాఖ అధికారుల వేధింపులు తక్షణమే ఆపాలన్నారు. ఐదు, ఆరవ షెడ్యూల్ ప్రాంతం లో వన్ ఆఫ్ సెవెంటీ చట్టం, కఠినంగా అమలు చేయాలి కోరారు. ఉపాధి హామీ పథకం కింద చెంచులకు ప్రత్యేక పనులు కల్పిస్తూ,చదువుకున్న చెంచు యువకులకు టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, మేటీలను వారినే నియమించాలన్నారు. కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి నాగర్ కర్నూలు జిల్లా కన్వీనర్ ముదునూరి లక్ష్మీనారాయణ, పౌర హక్కుల సం ఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ద్వారా తెలం గాణ కో-కన్వీనర్ ఎడ్ల అంబయ్య, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక వేదిక గోరటి అనిల్, ఆదివాసి హక్కుల పోరాట కమిటీ బల్మూరి గోపాల్ ఈ సందర్భంగా మంత్రికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వబోతున్నామని తెలిపారు.



## ఘనంగా వన మహెూత్సవం

**– మొక్కలు నాటుతున్న ఎంపిపి, జడ్పిటీసి**

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్) జూలై01:

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎంపిపి ఎర్ర సబితవెంకన్న, జడ్పిటీసి శ్రీరామ్ జ్యోతిర్మయిసుదీర్ బాబులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతో పాటు పలు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వనమహెూత్సవంలో పాల్గోని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు వివిధ ప్రయోజనాల కోసం అడవులను నరికివేయడం వల్ల భూమి మీది పచ్చదనం తగ్గడం వల్ల దాని ప్రభావం వాతావరణంపై పడి అనావృష్టికి దారి తీస్తు%శీ%దన్నారు. వర్షాలు హెచ్చు తగ్గులుగా పడడం, సకాలంలో కురవక పోవడం చెట్లను కొట్టి వేయడం ప్రధాన కారణమని తెలిపారు. ప్రతికూల పరిస్థితులను నివారించడానికి మన చుట్టూ ఉన్న వృక్ష సంపదను పరిరక్షించడంతో పాటు పచ్చదనాన్ని కాపాడుకోవడానికి వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటడానికి కృషి చేయాలని ఉద్ఘాటించారు. వనమహెూత్సవం సందర్భంగా చెట్లను నాటడం వల్ల ప్రత్యామ్నాయ ఇంధనాన్ని అందించడం, ఆహార వనరుల ఉత్పత్తిని పెంచడం, ఉత్పాదకతను పెంచడానికి, నేల క్షీణతను పరిరక్షించడంలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుమాధవ్, టీఏ యాకన్నా, సురేష్, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బందులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో నూతన మూడు చట్టాలు రావడం అభినందనీయం..

**– ఇన్స్పెక్టర్ రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పోత సునీతక్క**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 01:

ఫ్రెండ్లీ పోలీస్ విధానం వల్ల నేరస్తులు చాలా పెరిగిపోయారని, పోలీస్ శాఖలో నూతనంగా మూడు చట్టాలు రావడం అభినందనీయమని, కంటోన్మెంట్ నియోజకవర్గం మహిళ సీనియర్ నాయకురాలు, సోషల్ వర్కర్ పోత సునీతక్క తెలిపారు. సోమవారం నాడు కారానా ఇన్స్పెక్టర్ రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... నూతన చట్టాలు నేటి నుండి అమ్ములు అవుతున్న సందర్భంగా, చట్ట వ్యతిరేకులను, సంఘవిద్రోహులను కఠినంగా శిక్షించాలని, ఇకనుండి నేరం చేసే వాళ్ళు పోలీసులను చూస్తే భయపడే విధంగా నూతన చట్టాలు ఉండాలని ఆమె ఇన్స్పెక్టర్ కు కోరారు.








# 3వ వార్డులో హెవీ వెహికల్స్ పెట్టి ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఏసీపీ

- **హెవీ వెహికల్స్ పెట్టకుండా చర్యలు తీసుకున్నందుకు ట్రాఫిక్ ఏసిపి, సిటీ పోలీస్ కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 01:

హెవీ వెహికల్స్ పెడుతూ బస్తి, కాలనీ ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని స్థానిక ప్రజలు చెప్పిన వెంటనే, స్పందించిన నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి నాగేశ్వర్ రావు కు, 3వ వార్డు ప్రజలు ఇటుక గోపి మాదిగ, రమేష్, ఈపూరు వినోద్ కుమార్, మధుసూదన్ రావు లు స్థానిక ప్రజలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ 3వ వార్డు బలంరాయి దండు మారమ్మ కమాన్ నుండి అన్న నగర్ తెలంగాణ తల్లి చౌరస్తా వరకు హెవీ వెహికిల్స్ పెడుతూ ఎమర్జెన్సీ అంబులెన్స్ కూడా దారి వదలకుండా బస్సులు రోడ్డుపై పెట్టి ట్రాఫిక్ జామ్ చేస్తూ ప్రజలకు ఎంతో ఇబ్బంది కలిగిస్తున్నారని, నార్త్ జోన్ ఏసిపి, సిటీ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించి ఏవి వెహికల్స్ ను రోడ్డుపై పెట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు, బస్తి వాసులతో నార్త్ జోన్ ఎసిపి, సిటీ పోలీస్ కమిషనర్ లను కలసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపడం జరిగిందని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా రోడ్డుపై భారీ వాహనాలు నిలపకుండా చూడాలని వారు మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ మహేష్ యాదవ్ కుమార్ మురళి గొట్టే గిరిధర్ మాదిగ, పొట్టి పల్లి చిన్న తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.





# ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రజలకు ఆధార్ సెంటర్ ప్రారంభం

- **జులై 1 నుండి 6 వరకు ఆధార్ సెంటర్ అందుబాటులో ఉంటుంది: కార్పొరేటర్ ముద్దం**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ జూలై 01:

ఆధార్ అప్‌డేట్ లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్‌లో ఆధార్ సెంటర్‌ను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ఆధార్ కార్డులో పేరు, అడ్రస్, ఫోటో అప్డేట్ లాంటి ఏ సమస్యలు ఉన్న జులై 1 నుండి 6వ తేదీ వరకు ఓల్డ్ బోయిన్పల్లి లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో మదర్సలో ఆధార్ నిర్వాహకులు నదీమ్ పటేల్, ఇలియాజ్ బాయ్‌లు, ఉదయం 10 నుండి సాయంకాలం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి ప్రజలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆధార్ సెంటర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో పాటు స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులను, ఆధార్ సెంటర్ నిర్వాకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్ బాయ్, అడ్డు బాయ్, మహద్ షరీఫ్, షకిల్, పిట్ల రాజు ముదిరాజ్, బుర్రి యాదగిరి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టేకులపల్లి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, గాయకుడు ఏపూరి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

తెలంగాణ ఉద్యమకారుడు, అంబేద్కర్ వారసుడు, దళిత నేత , నాచారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టేకులపల్లి రామచందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ప్రజా యుద్ధ నౌక, గాయకుడు ఏపూరి సోమన్న, బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు సాయి జన్ శేఖర్ హాజరై టేకులపల్లి రామచందర్ ని శాలువా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.









# కవులలో ప్రతిభను వెలికి తీసి తెలుగు భాష గొప్పతనాన్ని చాటి చెప్పడమే శ్రీశ్రీ కళావేదిక ధ్యేయం

■ కత్తి మండ ప్రతాప్ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్

సూర్యాపేట, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 01:

శ్రీశ్రీ కళా వేదిక ఐఎస్ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆదేశాలతో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, కార్యవర్గం ఆధ్వర్యం లో సూర్యాపేటలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో 136వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరీ భూషణం, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, ప్రముఖ కవి తెరసం అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా కమిటీ సభ్యులు నాళేశ్వర్ శంకరం హాజరై శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవుల నుద్దేశించి ముఖ్య అతిథులు నాలేశ్వర్ శంకరం మాట్లాడుతూ కష్ట జీవికి ఇరుపక్కల ఉండేవారు కవి అని శ్రీ శ్రీ అన్నారని అన్నారు. కొందరు తమ సుఖాన్ని ఆకాక్షించే కవులు ఉంటారు, మరికొందరు ప్రజల కోసం తపించే కవులు ఉంటారని, అలాంటి కోవకు చెందిన వారే శ్రీ శ్రీ కవి అని అన్నారు. ప్రపంచపు బాట శ్రీ శ్రీ బాట శ్రీ శ్రీ బాద అన్నారు. అగాధపు సృష్టిలోన దాగి ఉన్న ఆణిముత్యం మహాకవి శ్రీశ్రీ అని రవి గాంచని చోట కవిగాంచి సాధించి శోధించి అనేక రచనలు చేశారని, వస్తువు రూపం అనే అంశాలను ప్రధానంగా తీసుకొని సమాజానికి నేటి కవులకు ఆదర్శనీయుడిగా ఆదర్శవంతమైన కవితలు వ్రాసి భవిష్యత్ తరాలకు బాటలు వేశా రన్నారు. జాతీయ అధ్యక్షులు ఈశ్వరి భూషణం, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి మాట్లాడుతూ ఎక్కడైతే సాహిత్యం ఎప్పుడైతే అనాధలు సాహిత్యా నికి నోచుకోకుండా ఉంటారో వారిని వెలుగులోకి తీసుకొస్తున్న ఏకైక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అని అన్నారు. ఒక రూపాయి కూడా ఆశించకుండా మట్టిలో మాణిక్యాలను కనుమరుగవుతున్న కవుల ను గుర్తించి వారి ప్రతిభను వెలుగులో తీసుకొచ్చి ఆదరిస్తున్న సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అని అన్నారు. అంతేకాకుండా ఎవరైతే వేదిక మీద భయపడే వారు ఉంటారో వారిని శ్రీ శ్రీ కళావేదిక తీసుకువచ్చి వేదిక మీద మాట్లాడే చాకచక్యాలను వెలికి తీసి ధైర్యాన్ని ఇస్తున్న సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక అని అన్నారు.. అనంతరం ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ మాట్లాడుతూ సాహిత్య చరిత్రలో ఎన్నడు జరగని సాహిత్య కార్యక్రమాలు 48 గంటలు నిర్వహించి చరిత్ర సృష్టించి ప్రపంచ చరిత్రలో 28 రికార్డులు సృష్టించిన ఘనత శ్రీ శ్రీ కళావేదిక కార్యవర్గానికే దక్కిందని అన్నారు. అంతేకాకుండా తెలుగు కవులను, ఖండాంతరాల కు, తీసుకెళ్లి తెలుగు భాష గొప్పతనాన్ని చాటి చెప్పడమే శ్రీ శ్రీ కళావేదిక లక్ష్యమని అన్నారు. సాహిత్యం ఒకప్పుడు కొందరి చేతుల్లోనే ఉండేది. నూతన కవిత్వం కావాలి, కవి అంటే ముందుగా ఆలోచించి రాయాలి కొత్తగా కవిత్వం రాసే కవులకు అండగా నిలిచే వేదికలు కావాలి, కవిత్వం అంటే చదివేవారికి నూతన ఉత్తేజం కావాలని కవిత్వం కూడా వ్యాపారం కాకూడదనే ఉద్దేశంతో ఒక్క రూపాయి కూడా కవుల నుండి ఆశించకుండా కవిత్వం రాస్తున్న మంచి కవులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు కంకణం కట్టుకుని పనిచేస్తున్న ఏకైక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అన్నారు. అనంతరం మరో ముఖ్యఅతిథి పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ శ్రీ శ్రీ కళా వేదిక అంటేనే ఒక ఉత్సాహం, ఉత్తేజం ఉండే సంస్థ అని, తెలుగు నుడికారాన్ని, నూతన ఒరవడిని సృష్టించేందుకు మనమందరం నాంది కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా రెండు రాష్ట్రాలలో తెలుగు వర్ధిల్లాలి అన్నారు.. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి వచ్చిన కవులు తమ కవితలను పఠనం చేశారు. అంతేకాకుండా మరి కొంతమంది కళాకా రులు తమ గేయాలను వినిపించి ఆహుతులను రంజింపజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కానాపురం గ్రామానికి చెందిన కవి, మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ ఈ కవి సమ్మేళనంలో పాల్గొని తమ కవితా పఠనం చేసినందుకుగాను అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతిలు నాల్లం శ్రీనివాస్ కు ప్రశంసా పత్రం, మెమంటోను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలు రాష్ట్రాల నుండి వచ్చిన కవులు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం మహంకాళి దేవాలయ నూతన కమిటీకి సన్మానం

■ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్, ధర్మకర్తలు బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి కోరారు అనంతరం నాచారం మహంకాళి మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మహంకాళి బోనాలు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల, భక్తుల అభీష్ట మేరకు ఉత్సవాలు నిర్వహించి



మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు ఆలయ అభివృద్ధికి సంక్షేమానికి. ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి ఆలయ అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, ఆలయ చైర్మన్ గుంటుక కృష్ణారెడ్డి, సభ్యులు కతుకూరి శ్రీనివాసరెడ్డి, కొప్పోజి ప్రవీణ్, బొమ్మన పూర్ణిమ, మేడల ప్రేమ్ కుమార్ గౌడ్, వర్కాల మహేష్ యాదవ్, కాసుల మహేష్ కుమార్ పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎన్నిక ఏకగ్రీవం

■ ఫ్లోర్ లీడర్‌గా మహమ్మద్ ఇలియాస్ ఖాన్ ఎన్నిక



మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 01:

మిర్యాలగూడ పట్టణం, రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాల యం నందు ఈరోజు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ నల్లమోతు భాస్కర్ రావు అద్యక్షతన బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సి లర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అశోక్ నగర్ (వార్డ్-23) కౌన్సిలర్ మహమ్మద్ ఇలియాస్ ఖాన్ ని బి.ఆర్.ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సహచర కౌన్సిలర్లకు ఇలియాస్ ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ మాజీ ఎం.ఎల్.ఏ తిప్పన విజయసింహ రెడ్డి, పట్టణ బీ.ఆర్.యస్ సీనియర్ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, కౌన్సిలర్లు బల్లెం దేవకమ్మ అయోధ్య, తలకో ల సుజాత, మాలోతు రాణి, కుర్ర చైతన్య, సాదినేని స్రవంతి శ్రీనివాస్ రావు, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, రమావత్ కమ్లి భిమ్లా నాయక్, బి.ఆర్.ఎస్ నాయకులు తలకోల శ్రీధర్ రెడ్డి, బొడ్డు నంద కిషోర్, మన్నెం శ్రీనివాస రెడ్డి, షోయబ్, లక్ష్మ య్య, మలావత్ రవీందర్ నాయక్ తదితరులున్నారు.

# డాక్టర్ కోట రాంబాబుకి సన్మానం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, మధిర జులై 01:

వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ,ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబుని సన్మానించిన నాయకులు,మధిర పరిసర ప్రాంతాల్లో మంచి వైద్యునిగా గుర్తింపు పొంది ,ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయపడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, మధిర పరిసర ప్రాంతంలో ఎన్నో మెడికల్ క్యాంపు లు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే డాక్టర్ రాంబాబు సేవలను గుర్తించిన నాయకులు , సోమవారం నాడు ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్, కోటా లోకేష్ ,బొబ్బిలిపాటి బాబురావు, మేకల రమేష్ అనూష, అక్కులరావు, కమలాకర్, చిలకా నాగరాజు ,గజ్జల నాగరాజు ,శ్రీనివాసరావు పాల్గొన్నారు.





# విద్యార్థుల బోధన ఫీజులు తక్షణమే విడుదల చేయాలి

- ఉపకార వేతనాలు విడుదల చేయకుండ విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న ప్రభుత్వం..

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 01:**

బోధన ఫీజులు ఉపకార వేతనాలు బకాయిలు తక్షణ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవార ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 7వేల కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బోధన ఫీజులు ఉపకార వెతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 7, వేల కోట్లకు చేరుకున్నాయి దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది అని అన్నారు ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు 1500 కోట్లకు పైగా బిల్లులకు సంబంధించిన టోకెన్లను అక్కడే ఉన్నాయి ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులో మార్చి 31లోగా విడుదల చేయాల్సిన విడుదల చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల కాలంలో విద్యా రంగానికి ఓరిగిందేమి లేదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామరాజు, యాకయ్య,వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో ఘనంగా మర్సకట్ల రిషి జోయల్ జన్మదిన వేడుక

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి**

**మాగి ముఖేష్,బోనకల్లు జులై 01:**

బోనకల్ మండల కేంద్రంలో గల శాంతి నిలయం అనాధాశ్రమంలో బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఎమ్మెస్సార్ కిరాణం అండ్ జనరల్ స్టోర్ యజమాని తన మనవడి 3వ పుట్టినరోజును వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక వికలాంగులకు అన్ని సఫర్యాలు చేస్తున్న శాంతి నిలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ తన మనవడి పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఇక్కడున్న మానసిక వికలాంగుల పిల్లలకు దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రిషి జోయల్ తల్లితండ్రులు మర్సకట్ల రజిని- రాజు, తాత-నాయనమ్మ మర్సకట్ల సంజీవరావు-మానస, (నాని, మేరమ్మ) బంధుమిత్రులు పాల్గొన్నారు.











# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సీమంతం

- ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జులై 01:**

బోనకల్ మండల పరిధిలోని చిన్నబిరవల్లి అంగనవాడి -2 సెంటర్ నందు నమోదైన గర్భిణీ మర్సకట్ల రజిని (భర్త రాజు)కి నేడు ఘనంగా శ్రీమంత కార్యక్రమాన్ని అంగన్వాడీ సిబ్బంది నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు ఐసిడిఎస్ సేవలను పౌష్టికాహారం గురించి వారికి వివరించారు పేద మధ్యతరగతి ప్రజలకు శ్రీమంత కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో చేయటం ప్రోత్సాహకరంగా ఉంటుందని అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని పిల్లలను కూడా ఆటపాటలతో విద్యను , ఇంగ్లీష్ మీడియం కూడా అందించే అంగన్వాడీ కేంద్రాలకు, పంపించాలని దీనివలన వారికి మానసిక వికాసం కలుగుతుందని 3 నుంచి 5 సంవత్సరాలు వరకు పిల్లలను ప్రైవేటు విద్యా సంస్థలకు పంపడం వలన వారి యొక్క మానసిక స్థితి చాలా ఆందోళనకరంగా తయారవుతుందని అందుకే కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చింది విద్యార్థికి కనీసం 6 సంవత్సరాలు నిండిన తర్వాతనే ప్రాథమిక పాఠశాలకు పంపాలని నిర్ణయించాయి ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్. ఎం మరియమ్మ ఆయా ఎం పద్మ అంగన్వాడి -1 సెంటర్ టీచర్ ఏ నాగలక్ష్మి, గర్భిణీ రజిని తల్లిదండ్రులు, బంధుమిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం

# కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- నల్లమల ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ జులై 1:**

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్య పై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్. చేశారు. నిరుద్యోగ సమస్య అశ్వితంగా పరిష్కార మార్గాలు ప్రభుత్వం చూపాలని డిమాండ్. చేశారు గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టు పెంచాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ఉన్నతమైన చదువులు చదివి పట్టాలు చేతులు తీసుకొని ఉపాధి కూలీలుగా మారుతున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు చూపాలని వారు అన్నారు. ప్రభుత్వాల పాలకుల వల్ల ఉన్నతమైన చదువులు చదివి గ్రామాలలో కూలీలుగా పట్టణాలలో గుమాస్తాలుగా హమాలీ కార్మికులుగా వ్యవసాయ కూలీలుగా మారుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .దీనికి గత ప్రభుత్వాలే కారణమని వారు గుర్తు చేశారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాలు ఇవ్వలేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో యువతని వాడుకొని అయోమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పడేశాయని వారు గుర్తు చేశారు. రెండవసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి అందిస్తామని గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చెయ్యలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షులు అనిల. మహేష్ కమిటీ సభ్యులు లక్ష్మణ్ సంతోష్ రాములు నవీన్లు యువకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో నూతన చట్టాలు అమలు

- చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాము: ఖరాన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 01:**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు న్యాయ విచారణ జరిగి పారదర్శకంగా ప్రజలకు న్యాయం చేకూరేలా నేటి నుంచి తెలంగాణ ప్రభుత్వంలో మూడు కొత్త చట్టాలను పోలీస్ యంత్రాంగం అందుబాటులోకి తెచ్చిందాని, కారానా ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇండియన్ క్రిమినల్ కోడ్ ఆధారంతో భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని, భారతీయ క్రిమినల్ కోడ్ చట్టం క్రింద భారతీయ నాగరిక సంహిత అనే విధానాన్ని, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ క్రింద భారతీయ సాక్ష్య అదిరియ చట్టాలను అందుబాటులోకి తెచ్చిందాని తెలిపారు. మూడు చట్టాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు అనుసంధానం చేయబడి కేంద్రం ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ ఉండటంతో పాటు ఆయా రాష్ట్రాలకు అనుసంధానం చేయబడుతుందాని, ఈ విధానం వల్ల నేరస్తులకు, ఫిర్యాదుదారులకు, చట్టం ద్వారా ఆయా విధులు నిర్వహించేందుకు పోలీసులకు న్యాయ మూర్తులకు సులభతరంగా న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి సమాహారా అనే యాప్ ను రూపొందించడంతోపాటు క్రిమినల్ చట్టాలను వివరిస్తూ ఒక చిన్న సైజు డిక్షనరీ కూడా హెూం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జయంతితో కలిసి విడుదల చేశారు. ఇంతకుముందున్న చట్టాలలో వెసులుబాటు అందరూ తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుంది. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని ఇన్స్పెక్టర్ రామకృష్ణ చెప్పారు. జీరో ఎఫ్.ఐ.ఆర్ తో పాటు వాట్సప్ ద్వారా ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా ఫిర్యాదులు ఇస్తే మూడు రోజులు వరకు గడువు ఉందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు దారుడు సంతకాలు చేయవలసి ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ఫిర్యాదు వచ్చినాక 14 రోజులు గడువుంటుందని ఆ లోపు దర్యాప్తు చేసే, గడువుంటుందని, దర్యాప్తు చేసి విచారణ చేసి కేసు పూర్వాపరాలు పరిశీలిస్తామని పేర్కొన్నారు. సివిల్ తగాదాలు, నూతన చట్టాలతో వెసులుబాటు వివరించారు. అదేవిధంగా కేసులు నమోదు చేసి ఎఫ్.ఐ. ఆర్ నమోదు చేస్తామని ఆయన వెల్లడించారు.

